# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

తెలంగాణ రౌండప్

బుధవారం | 9 అక్టోబర్ 2024 | పేజీలు 8




కుత్బుల్లాపూర్ సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్‌కి బీజేపీ నేతల ఫిర్యాదు..

## చారిత్రక ఫాక్స్‌సాగర్ "చెరువు-నాలాపై"...

# భారీ కట్టడాలు

### జీహెచ్ఎంసి సర్కిల్-25 కమిషనర్‌కి బీజేపీ నేత మరోసారి ఫిర్యాదు..



నాలా ఆక్రమించి అక్రమ నిర్మాణం..

- చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో అక్రమ షెడ్లు.. అవగాహనా రాహిత్యంతో చెరువులో రోడ్లు..
- మూసీనదిని కలిపే ఫాక్స్‌సాగర్ నాలాపై "తిరుమల హైట్స్ అపార్ట్‌మెంట్"..
- లక్షలు దండుకుని తిరుమల హైట్స్‌కి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీచేసిన జీహెచ్ఎంసి..
- దీనిపై చర్యలు లేకపోవడంతో ఎదురుగానే మరో భారీ కట్టడం.. సీజ్ చేసిన జీహెచ్ఎంసి..
- కళ్ళులేని కబోదిలా జీహెచ్ఎంసి అధికారుల విధులు, వసూళ్ళే లక్ష్యంగా టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ..
- ఎస్ఎన్‌డిపి పనులతో 100 ఫీట్ల వెడల్పుతో ఉన్న ఫాక్స్‌సాగర్ నాలా 30 కుంచించుకు పోయింది..
- రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసి నిర్లక్ష్యంతో కనుమరుగు అవుతున్న ఫాక్స్‌సాగర్ లేక్..

- 125 ఏళ్ళ చారిత్రక చెరువు(1897-99)ఫాక్స్‌సాగర్ చెరువుకు చీడ పురుగులా ప్రజాప్రతినిధి..
- ప్రముఖ ప్రజాప్రతినిధికి ఇళ్ళు కట్టించ్చిన బిల్డర్ ఫాక్స్‌సాగర్ నాలాపై తిరుమల హైట్స్ నిర్మాణం..
- ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధి ప్రజల ఆస్తులకే ఎసరు అంటూ ఆరోపణలు..!!
- చెరువులు, నాలాలపై ఆక్రమణలు తొలగించండి: బీజేపీ నేత ఆకుల సతీష్..



చరిత్ర పుటల్లో నిలిచిపోవాల్సిన ఫాక్స్‌సాగర్ చెరువును కబ్జాదారులకు ధారాదత్తం చేస్తున్నారు.. భావితరాలకు బహుమతిగా అందజేయాల్సిన అధికారులు పర్యవేక్షణ విస్మరించి అక్రమార్కులకు కట్టబెడుతున్నారు..! ఫిర్యాదులు చేసినా..! వార్తలు వచ్చినా పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తున్నారు.. ఫాక్స్‌సాగర్ చెరువుతో పాటు, చెరువు నాలాను మూడు శాఖల సమన్వయతో అక్రమార్కులకు కట్టబెడుతున్నారు.. అధికారుల కనుసన్నల్లోనే ఫాక్స్‌సాగర్ చెరువులో అక్రమ షెడ్లు వెలుస్తుండగా..! మూసీనదిని కలిపే అత్యంత విస్తీర్ణంలో ప్రవహించే ఫాక్స్‌సాగర్ నాలాపై భారీ కట్టడాలు, అపార్ట్‌మెంట్‌ల నిర్మాణాలతో రోజు రోజుకు నాలా కుంచించుకు పోతుంది.. హైడ్రా కమిషనర్ ఫాక్స్‌సాగర్ చెరువును సందర్శించి పరిస్థితిని అంచనా వేశారు.. అయినప్పటికీ అక్రమార్కుల్లో భయం లేకుండా బరితెగించి నిర్మాణాలు చేపడుతున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 8:

-2లో

## దేవి శరన్నవరాత్రి వేడుకల్లో.. కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..



- బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని నడిగడ్డ నాగుల ఎల్లమ్మ తల్లికి కౌన్సిలర్ ప్రత్యేక పూజలు..
- పూర్ణకుంభంతో కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం పలికిన వేదపండితులు..
- అన్నదాన కార్యక్రమాన్ని కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు..

-4 లో

## రేవంత్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి

- రూ.2 లక్షల రుణమాఫీ విషయంలో అబద్ధాలు చెబుతున్నారన్న జోగు రామన్న
- పదవిలో ఉండి రుణమాఫీ వియంలో అబద్ధాలు చెబుతున్నారని ఫిర్యాదు
- రుణమాఫీపై పలుమార్లు మాట మార్చారన్న జోగు రామన్న

-4 లో



# చారిత్రక ఫాక్స్‌సాగర్ "చెరువు-నాలాపై".. భారీ కట్టడాలు..



ఫాక్స్‌సాగర్ చెరువు బఫర్‌లో విచ్చలవిడిగా అక్రమ షెడ్లు..



ఫాక్స్‌సాగర్ చెరువులో భారీ షెడ్డు నిర్మాణం..

## బీఆర్ఎస్ నేత అండతోనే ఫాక్స్‌సాగర్ కబ్జా: బీజేపీ నేత ఆకుల సతీష్..

చారిత్రక ఆనవాళ్ళను చెరిపేస్తున్న కబ్జాదారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని బీజేపీ నేత ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. జీహెచ్ఎంసి సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్‌కి ఫిర్యాదు అందజేశారు.. చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు, భారీ షెడ్‌లకు అనుమతులు లేకుండానే నిర్మిస్తున్నారని ఆరోపించారు.. ఇంత జరుగుతున్నా చర్యలు తీసుకోకుండా సహకరించడంపై నిలదీశారు..హుతక్షణమే చర్యలు తీసుకోవాలని, చెరువు కబ్జా గురికాకుండా కాపాడాలని కోరారు.. కుత్బుల్లాపూర్ పరిధిలో చెరువులు కబ్జాలు, అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే రిటైర్ ఇరిగేషన్ ఏఈ రామారావు చర్యలు తీసుకోకుండా వారికి సహకరిస్తున్నాడని..! కావున తక్షణమే అతని తొలగించాలని డిమాండ్ చేశారు..

**అదేవిధంగా చింతల్, శ్రీనివాస్ నగర్ కాలనీ కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుడి అండతోనే..! అనుమతులు లేకుండా నాలా కబ్జాతో దర్జాగా నిర్మిస్తున్న మూడంతస్తుల నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, నాళాలు కబ్జాకు గురికాకుండా కాపాడాలని సతీష్ కోరారు.. అనుమతులు లేని నిర్మాణానికి మున్సిపల్ ఇరిగేషన్ అధికారులు సహకరించడంపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, చందు, శ్యామ్ కృష్ణ రెడ్డి, అరుణ్ రావు, తదితరులు పాల్గొన్నారు..**

## చారిత్రక ఆనవాళ్ళు చెరి చేస్తున్నారు..

ఫాక్స్‌సాగర్ చెరువు 1897-99 వరకు చెరువు నిర్మాణంతో పాటు, మూసీనదినలోకి కలిపే విధంగా సుమారు 200 ఫీట్ల వెడల్పుతో నిర్మించారు.. కాలక్రమేణా చెరువు నాలా అంతకంతకూ కుంచించుకు పోవడాని అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ప్రధానంగా కనిపిస్తుంది.. ఎస్ఎన్‌డిపి పనులు సరైనదే అయినప్పటికీ, ఇష్టానుసారంగా పనులు చేపట్టారు.. నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణంలో 2018 నాటి సర్వే ప్రకారం నాలా వెడల్పు 30 మీటర్లు (100 ఫీట్లు) నాలాకి రెండు వైపులా 9 మీటర్లు (30 ఫీట్లు) లెక్కలను పాటించాలి అయితే, అక్రమార్కులకు అనుకూలంగా పనులు చేయాలని ప్రముఖ ప్రజాప్రతినిధి ఆదేశించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. దీంతో జీన్స్ ఫ్యాక్టరీ సమీపంలోని తిరుమల హైట్స్ అపార్ట్‌మెంట్ నిర్మాణం ఫాక్స్‌సాగర్ నాలా ఆక్రమణలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.. దానికి ఎదురుగా ఓ మార్వాడి నిర్మాణం ఏకంగా నాలాపైనే నిర్మిస్తుండగా పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్ అధికారులు "16 ఆగష్టు 2024" నాడు అప్పటి అసిస్టెంట్ సిటీ ప్లానర్ సాయిబాబా, టిపిఎస్ ప్రభావతి ఆధ్వర్యంలో సీజ్ చేశారు..

- మొదటి పేజి తరువాయి

బెంగుళూరు తరహా నీటి ఎద్దడి, హైదరాబాదు నగరానికి రాకూడదనే ధృడ నిశ్చయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి "ఆపరేషన్ హైడ్రా"ను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారు.. చెరువులు, నాలాల ఆక్రమణ దారులు హైడ్రాను అడ్డుకునే ప్రయత్నాలను తిప్పికొడుతూనే ఆపరేషన్ హైడ్రా దూసుకు పోతోంది..హూ రేపో మాపో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇప్పటికే పలు చెరువులపై చర్యలకు సిద్దం అవుతున్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ..! ఫాక్స్‌సాగర్ చెరువు కబ్జాదారులు మరింత రెచ్చి పోతున్నారు..

ఈ నేపథ్యంలో ఫాక్స్‌సాగర్ చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ స్థలాల ఆక్రమణతో నిర్మించిన అక్రమ షెడ్లను, అనుమతుల్లేని కట్టడాలను కూల్చివేయాలని బీజేపీ నేత ఆకుల సతీష్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్‌కి ఫిర్యాదు చేశారు.. ఫాక్స్‌సాగర్ చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో ఇరిగేషన్, జీహెచ్ఎంసి అనుమతులు లేకుండా భారీ షెడ్ల నిర్మాణం జరుగుతున్న వైనంపై గతవారం,సర్కిల్-25 లో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో మంగళవారం మరోసారి కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్‌ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందని సతీష్ తెలిపారు..




తిరుమల హైట్స్‌కి ఎదురుగా ఫాక్స్‌సాగర్ నాలాపై మరో కొత్త నిర్మాణం..




నాలాపై కొత్త అక్రమ నిర్మాణాన్ని 16-08-2024న సీజ్ చేసిన సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్..



అక్రమ షెడ్డుపై చర్యలేవి..



ఫాక్స్‌సాగర్ చారిత్రక నాలాపై తిరుమల హైట్స్ అపార్ట్‌మెంట్..

# నల్లపోచమ్మ ఆలయంలో.. ఆశ్లేష నాగబలి పూజ..

## శ్రీ శ్యక్తానందగిరి స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం..

## పూజలో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..

## అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో అత్యంత వైభవంగా అలంకరించారు..







**దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 8:**నిజాంపేట్ శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో శ్రీ శ్యక్తానంద గిరి స్వామి వారి ఆధ్వర్యంలో ఘనంగా ఆశ్లేష నాగబలి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ లోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఐశ్వర్యంబిక తపోవనం త్రిశక్తి పీఠం పూజ్య గురుదేవులు శ్రీ శ్రీ శ్యక్తానంద గిరి స్వామి వారి ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రుల పూజల్లో భాగంగా మంగళవారం ఆశ్లేష నాగబలి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ పూజా కార్యక్రమంలో అమ్మవారి భక్తుడు దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ 16 వార్డు కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పూజలో పాల్గొన్నారు.. నల్లపోచమ్మ అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పదోషం, నాగ వంశ దోషం, సర్ప పీడిత ప్రభావం ఎటువంటి దోషాలు ఉన్న తొలగిపోయేందుకు ఈ నాగబలి పూజా కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేసారు. అనంతరం అమ్మవారి కుంకుమార్చన, దశ మహా విద్యలు హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన..

**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వరకు నల్లజెండాల ప్రదర్శన: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి..**

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, అక్టోబర్ 8:**మందకృ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసన ర్యాలీలో భాగంగా..! మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు నల్లజెండాల ప్రదర్శన చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు రాసమల్ల యాదగిరి మాదిగ తెలిపారు.. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, అన్ని అనుబంధ సంఘాల మాదిగ, మాదిగ ఉపకులాలు నిరుద్యోగులు పెద్ద ఎత్తున తూముకుంట అంబేద్కర్ స్టాచ్యూ నుండి మేడ్చల్ అంతాయిపల్లి కలెక్టరేట్ వరకు నల్లజెండాలతో నిరసన చేపట్టాలని నిర్ణయించారు.. గత ఆగస్టు ఒకటవ తేదీన భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ దేశంలో మొట్టమొదట ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో నేనే చేస్తాను అని ప్రకటించి, రెండు నెలలు గడుస్తున్నా.. కాలయాపన చేస్తూ డీఎస్సీ నియామకలలోపడి, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను విస్మరించారని, నేడు (ఈ నెల 9వ తేదీ) నియామక పత్రాలు ఇస్తున్న సందర్భంగా మాదిగ మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ పిలుపునిచ్చారు..



# దేవి శరన్నవరాత్రి వేడుకల్లో.. కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..

## బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోని నడిగడ్డ నాగుల ఎల్లమ్మ తల్లికి కౌన్సిలర్ ప్రత్యేక పూజలు..

## పూర్ణకుంభంతో కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం పలికిన వేదపండితులు..

## అన్నదాన కార్యక్రమాన్ని కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు..







**దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 8:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న శ్రీ నడిగడ్డ నాగుల ఎల్లమ్మ దేవాలయం వద్ద శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ 16వ వార్డు కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. నడిగడ్డ నాగుల ఎల్లమ్మ తల్లికి కౌన్సిలర్ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..



అంతకుముందు ఆలయ కమిటి ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో వేదపండితులు మర్యాదపూర్వకంగా స్వాగతంపలికారు.. కౌన్సిలర్ చేతులమీదుగా పండితులు, భక్తుల సమక్షంలోనే అమ్మవారికి హారతి ఇచ్చారు..దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంబించారు.. ఇందిరమ్మ కాలనీలోని దేవి శరన్నవరాత్రి పలు మండపాలను కౌన్సిలర్ సందర్శించి పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటి సభ్యులు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.. భక్తులకు అన్నప్రసాదాన్ని కౌన్సిలర్ స్వయంగా వడ్డించారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కామేశ్వరరావు, లక్ష్మణ్, భూషణ్, సోమరాజు, రాజు, గోపాల్, బాబీ, వంశీ, కాలనీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు..





# రేవంత్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జోగు రామన్న ఆదిలాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతూ, రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచి... రాజ్యాంగపరమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి రుణమాఫీ విషయంలో అబద్ధాలు చెబుతున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలతో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. బ్యాంకులకు వెళ్లి రూ.2 లక్షల రుణం తీసుకోవాలని, తాము అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న మాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారని, కానీ ఆ తర్వాత మాట మార్చారని తెలిపారు.

అ తర్వాత వివిధ ప్రాంతాల్లో పర్యటించి దేవుళ్లపై ఒట్టు పెట్టి ఆగస్ట్ 15 వరకు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారని ఇప్పటి వరకు అందరికీ మాఫీ కాలేదన్నారు. తొలుత రూ.49 వేల కోట్లు అన్నారని, ఆ తర్వాత రూ.40 వేల కోట్లు అని చెప్పారని, మరోసారి రూ.31 వేల కోట్లు అని చెప్పారని, కానీ బడ్జెట్‌లో పెట్టింది మాత్రం రూ.26 వేల కోట్లు మాత్రమే అన్నారు. ఆగస్ట్ 15 నాటికి కేవలం రూ.18 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారన్నారు. మూడు దశల్లో రణమాఫీ చేస్తామని ప్రధాని మోదీకి రాసిన లేఖలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరమన్నారు.

# ఆ రైతును నేనూ కలిశాను... నాపై కేసు పెడతారా డీజీపీ గారూ?: కేటీఆర్

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, కేసీఆర్‌ను పొగిడిన నల్గొండ జిల్లా రైతు**
**రైతు వీడియోను పోస్ట్ చేసిన జర్నలిస్ట్**
**కేసు నమోదు చేసిన పోలీసులు**
**జర్నలిస్ట్ చేసిన తప్పేమిటని కేటీఆర్ నిలదీత**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆ రైతును నేను కూడా కలిశాను... అతనితో మాట్లాడాను... మరి నాపై కూడా కేసు పెడతారా డీజీపీ గారూ? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అనవసరంగా గెలిచిందని, కేసీఆర్ గెలవాల్సిందని నల్గొండ జిల్లాలోని ముషంపల్లి గ్రామానికి చెందిన రైతు మల్లయ్య అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను జర్నలిస్ట్ గౌతమ్ పోతగోని తన యూట్యూబ్ ఛానల్లో పోస్ట్ చేశాడు. దీంతో పోలీసులు ఆ జర్నలిస్ట్‌పై కేసు పెట్టారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందించారు. అసలు ఈ వీడియోలో తప్పు ఏముందని డీజీపీని ప్రశ్నించారు. జర్నలిస్ట్ గౌతమ్ గౌడ్‌పై కేసు ఎందుకు నమోదు చేశారని నిలదీశారు. నేను కూడా ముషంపల్లిలో రైతు మల్లయ్యను కలిశానని, అతనితో మాట్లాడానని వెల్లడించారు. అలాంటప్పుడు నాపై కూడా కేసు పెడతారా? అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

**వీడియోలో ఏముంది?**

కేసీఆర్ గెలిస్తేనే మాకు బుక్కెడు బువ్వ దొరుకుతుందని, లేకుంటే కంపలో పడి చచ్చిపోయినట్లేనని రైతు మల్లయ్య అన్నారు. కేసీఆర్ సార్ ఎక్కడ ఉన్నా రావాలన్నారు. ఇప్పుడు మాత్రం నీళ్లు లేక... కరెంట్ లేక వ్యవసాయం లేదని, దీంతో చావాలనిపిస్తోందన్నారు. ప్రస్తుత పాలనలో రైతుబంధు రావడం లేదన్నారు. కేసీఆర్ ఎక్కడున్నా రావాలని, ఆయనకే ఈసారి ఓటు వేస్తామన్నారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. త్వరలో మరో భారీ నోటిఫికేషన్



**హైదరాబాద్ పెన్ పవర్:** విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ఆయన ఖమ్మం కలెక్టరేట్ లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చామని వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూదన్నారు. అధికారులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

# మూసీ పరీవాహక ప్రాంతంలో ఎవరూ భయపడవద్దు... అండగా ఉంటాను: మధుయాష్కీ

**చైతన్యపురి, కొత్తపేట, నాగోల్ ప్రాంతంలో మూసీ విశాలంగా ఉంటుందన్న యాష్కీ**
**ఇళ్లు లేని వైపు ఎక్కువగా భూసేకరణ చేసే విధంగా మాట్లాడుతానని హామీ**
**ప్రజలతో చర్చించకుండా ఇళ్లు కూల్చేది లేదన్న మధుయాష్కీ**



**హైదరాబాద్ పెన్ పవర్:**మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు తాను అండగా ఉంటానని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ హామీ ఇచ్చారు. చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలోని సాయిబాబా గుడి వద్ద మూసీ పరీవాహక ప్రాంతవాసులతో ఆయన సమావేశమయ్యారు. కూల్చివేతలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్లు కూలిస్తే తాము ఎక్కడ ఉండాలని ఆవేదన చెందారు. ఆయనకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యాష్కీ మాట్లాడుతూ... ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణలో భాగంగా నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా ఆలోచిస్తోందన్నారు. హైదరాబాద్ లోపల మూసీ వేరని, చైతన్యపురి, కొత్తపేట, నాగోల్ లాంటి శివారు ప్రాంతాల్లో వేరని అన్నారు. హైదరాబాద్‌లో మూసీ తక్కువ వెడల్పుతో ఉంటుందని, చైతన్యపురి, కొత్తపేట, నాగోల్ ప్రాంతాలలో చాలా విశాలంగా ఉంటుందన్నారు. పరీవాహక ప్రాంతంలో ఇళ్లులేని వైపు ఎక్కువగా భూసేకరణ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడుతానని, తద్వారా ఇళ్లు కోల్పోకుండా ప్రయత్నం చేస్తానన్నారు. ప్రజల అనుమానాలు, భయాలను తీర్చడానికి స్వయంగా తానే సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వద్దకు నిర్వాసితులను తీసుకెళ్లి మాట్లాడుతానన్నారు. ప్రజలతో చర్చించకుండా ఎవరి ఇళ్లను కూల్చేది లేదన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు చెరువులు, కుంటలను మింగేశారని ఆరోపించారు. చెరువులను ఆక్రమించిన వారిపై విచారణ జరిపించడం ఖాయమన్నారు.

# గురుకులాలకు ఎప్పుడైనా పోయిండ్రా : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు పై అఖిలపక్ష మీటింగ్‌పెట్టాలని బీఆర్ఎస్‌నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్‌చేశారు. తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ మాట్లాడారు.. యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో ప్రస్తుతం ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ గురుకులాలను బంద్ చేయాలనే కుట్ర చేసుందన్నారు. ‘ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుకున్న డిప్యూటీ సీఎంకు గురుకుల విద్యా వ్యవస్థపై అవగాహన లేదు. సీఎం, డిప్యూటీ సీఎం ఎప్పుడైనా గురుకులాలకు వెళ్లారా..? పది లక్షల మంది విద్యార్థులతో ప్రభుత్వం ఆడుకుంటోంది. ఇంటిగ్రేటెడ్ గురుకులాలపై జీవో లేకుండా భట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఎట్లా ఇస్తారు. మండలాల్లో ఉన్న గురుకులాలను రద్దు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కేసీఆర్ ఎంతో శ్రమించి గురుకుల వ్యవస్థను తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకులాల్లో పని చేస్తున్న టీచర్లను ఒకే రోజు రెండు వేలమందిని తీసేశారు. విద్యార్థులు తమకు ఫ్యాకల్టీ కావాలని డిమాండ్ చేస్తున్నారు’ అని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు.

# వ్యాపారానికి అడ్డెందుకని.. చెట్టుపై గొడ్డలి పెట్టు

### 50 ఏండ్ల వృక్షాన్ని నరికేసిన వైనం

### ఆందోళన వ్యక్తం చేస్తున్న పర్యావరణ ప్రేమికులు

**హైదరాబాద్ పెన్ పవర్:** రాత్రికి రాత్రీ బంజారాహిల్స్ కేబీఆర్ పార్క్ ఎదురుగా ఉన్నా జీహెచ్ఎంసీ ఫుట్ పాత్ మీదున్న చెట్టును తమ క్లినిక్ వ్యాపారానికి రోడ్డు మీద వెళ్లేవారికి చెట్టు, దాని కొమ్మలు కనిపించకుండా అడ్డువస్తున్నాయని ఏకంగా సుమారు 50 ఏళ్ల నాటి చెట్లను నరికేసిన, లగ్జరీ సికారా క్లినిక్స్, ఫెమినా ఫ్లాంట్ స్టూడియో సెలూన్ నిర్వాహకులు వృక్షాన్ని తొలగించారు. ఈ చెట్లునాటి సుమారు 50 సంవత్సరాలు పూర్తయ్యింది. అయితే రాత్రి సమయంలో సెలూన్, క్లినిక్ కు చెందిన నిర్వాహకులు రాఘవేంద్ర రెడ్డి, శిరీష్ ఆలపాటి అనేవ్యక్తులు రాత్రికి రాత్రి మెషిన్లతో ఈ భారీ వృక్షాలను కూల్చినట్లు స్థానికులు తెలిపారు. అంతకుముందు రోజు కేబిఆర్ పార్క్ అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకొని ఈ భారీ వృక్షాలను నరకవద్దని వాళ్లను హెచ్చరించారు. సాయంత్రం పచ్చగా ఉన్న చెట్లు ఉదయాన్నే నేలమట్టం కావడం చూసి స్థానికులు సెంటిమెంటుతో రగిలిపోతున్నారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసేందుకు అటవీ శాఖ అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. సమాచారం తెలుసుకున్న బంజారాహిల్స్ పోలీసులు నేలకూల్చిన భారీ వృక్షాలను పరిశీలించారు. ఈ దుర్మార్గానికి ఒడి గట్టిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కేబీఆర్ పార్కులోని అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# మూడు కోట్ల33లక్షల కొత్త నోట్ల రూపాయల తో వాసవి మాత అలంకరణ

**హైదరాబాద్ పెన్ పవర్:**అమలాపురంలో ఉన్న వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈ రోజు లక్ష్మీదేవి అవతారం సంధర్భంగా 3 కోట్ల33లక్షల రూపాయల కొత్త నోట్లతో అలంకరణ చేసారు నిర్వాహకులు.. అమ్మవారిని దర్శించుకుని కొత్త నోట్ల అలంకరణ చూసేందుకు భక్తులు భారీగా వస్తున్నారు.

# హర్యానా, జమ్మూకశ్మీర్ ఫలితాలపై హరీశ్ రావు ఏమన్నారంటే..?

**జాతీయ పార్టీలను ప్రజలు నమ్మలేదన్న హరీశ్**

**కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదని వ్యాఖ్య**

**దృష్టి మళ్లింపు రాజకీయాలను మానుకోవాలని రేవంత్ కు సూచన**



**హైదరాబాద్ పెన్ పవర్:**హర్యానా ఎన్నికల్లో బీజేపీ, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ – నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి గెలుపు దిశగా వెళుతున్నాయి. ఈ ఫలితాలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండు జాతీయ పార్టీల పట్ల ప్రజల్లో విముఖత ఉందనే విషయం స్పష్టంగా అర్థమవుతోందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు నమ్మలేదని హరీశ్ చెప్పారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేసిన మోసాన్ని హర్యానా ప్రజలు గమనించారని అన్నారు. ఆ ప్రభావం ఈ ఎన్నికల్లో కనిపించిందని చెప్పారు. ఈ ఫలితాలను చూసిన తర్వాతైనా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి మళ్లింపు రాజకీయాలు, ప్రతీకార రాజకీయాలను మానుకోవాలని సూచించారు. ఆరు గ్యారెంటీలను, 420 హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని హితవు పలికారు. జమ్మూకశ్మీర్ లో బీజేపీని అక్కడి ప్రజలు విశ్వసించలేదని చెప్పారు.

# పెద్దపల్లిలో వందేభారత్ రైలుకు స్టాప్ ఏర్పాటు చేయాలి.. రైల్వేజీఎంకు ఎంపీ వంశీకృష్ణ రిక్వెస్ట్..

**హైదరాబాద్ పెన్ పవర్:**పెద్దపల్లి నియోజకవర్గంలో రైల్వే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని రైల్వే జీఎం ను కోరారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ. మంగళవారం ( అక్టోబర్ 8, 2024 ) హైదరాబాద్ లో రైల్వే జీఎంను కలిసిన ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశీకృష్ణలు పలు ప్రతిపాదనలు ఆయన ముందు ఉంచారు. జీఎంతో భేటీ అనంతరం ఎంపీ వంశీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పెద్దపల్లి ప్రాంతానికి కొత్త రైల్వే స్టేషన్స్, రైల్వే స్టేషన్ల రినోవేషన్, కరోనా టైంలో ఆపేసిన రైల్వే స్టాప్స్ తిరిగి ప్రారంభించాలని జీఎంను కోరామని తెలిపారు. కేరళ ఎక్స్ ప్రెస్ కు మంచిర్యాలలో స్టాప్ ఏర్పాటు చేయాలని, వందే



భారత్ ట్రైన్ కు కూడా రామగిరి ఎక్స్ప్రెస్ మందమర్రిలో స్టాప్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు వంశీకృష్ణ. ట్రాన్స్పోర్టేషన్ ఫెసిలిటీ బాగుంటేనే అన్ని ప్రాంతాలు డెవలప్ అవుతాయని అన్నారు. పెద్దపల్లి ప్రాంతం గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైందని.. పెద్దపల్లి ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధతో కొత్త రైల్వే స్టాప్స్ , ట్రాక్స్ ఏర్పాటు చేస్తే వ్యాపారం పరంగా కూడా డెవలప్ అవుతుందని అన్నారు. ప్యాసింజర్ కనెక్టివిటీ పెరుగుతే, బిజినెస్ కూడా పెరుగుతుందని అన్నారు. పెద్దపల్లిలోని అన్ని నియోజకవర్గాలకు రైల్వే కనెక్టివిటీని ఉండేలా చేయాలనీ జీఎంని రిక్వెస్ట్ చేశామని.. తమ ప్రతిపాదనలకు రైల్వే జీఎం కూడా పాజిటివ్ గా రెస్పాండ్ అయ్యారని.. కొత్త స్టాప్స్ ఏర్పాటు చేసేందుకు సహకరిస్తానని అన్నట్లు తెలిపారు ఎంపీ వంశీకృష్ణ.

# మళ్లీ లోయర్ డ్యామ్ గేట్లు ఎత్తివేత



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ కరీంనగర్, అక్టోబరు 8:** గత 25 రోజుల్లో మూడోసారి లోయర్ మానేర్ డ్యామ్ గేట్లు ఎత్తారు. వర్షాలకు ముందు నంది పంప్ హౌస్ ద్వారా రోజుకు ఒక టీఎంసీ నీటిని మిడ్ మానేర్ కు అక్కడి నుంచి లోయర్ మానేరుకు విడుదల చేశారు. ఈ నీటిని వృధ్ధాగా వదులుతున్నారని విమర్శలు వస్తున్నాయి.పాతిక రోజుల్లో ముచ్చటగా మూడోసారి కరీంనగర్ సమీపంలోని లోయర్ మానేర్ డ్యామ్ గేట్లత్తారు. రెండు గేట్లు ఎత్తి 5000 క్యూసెక్కుల నీటిని దిగువ మానేరు వాగులోకి వదిలారు. మిడ్ మానేర్ నుంచి 12 వేల క్యూసెక్కుల నీరు ఎల్ఎండీకి చేరుతుంది. వర్షాలు వరదలతో వచ్చిన నీళ్ల కంటే ఈసారి ఎత్తిపోసిన నీళ్లతోనే ఎల్ఎండీ నిండు కుండను తలపిస్తుంది.వర్షాకాలం ప్రారంభమై రెండు నెలల వరకు లోయర్ మానేర్ డ్యామ్ లో నీళ్లు డెడ్ స్టోరేజ్ లో ఉన్నాయి. జులై ఆగస్టులో ఆశించినంత స్థాయిలో వర్షాలు లేకపోవడంతో ఎల్ఎండీకి వరద రాలేదు. ఆగస్టు మొదటి వారం వరకు ఎల్ఎండీలో కేవలం 5 టీఎంసీల నీరు మాత్రమే ఉండేది. కరీంనగర్ నగరం తో పాటు సిద్దిపేట, మానకొండూర్, నియోజకవర్గాలకు తాగునీటి సమస్య తప్పదనే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నంది మేడారం పంప్ హౌస్ ద్వారా రోజుకు ఒక టీఎంసీ నీటిని మిడ్ మానేర్ రిజర్వాయర్ కు ఎత్తిపోశారు.ఎత్తిపోసిన నీటిని మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి వదిలారు. దాదాపు రోజుకు ఒక టీఎంసీ చొప్పున ఎల్ఎండీకి తరలించి నీటి మట్టం 15 టీఎంసీలకు చేర్చారు. ఇక తాగునీటి కష్టాలు ఉండవని భావించిన తరుణంలో అల్పపీడన ప్రభావంతో విస్తారంగా కురిసిన వర్షాలతో భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో ఎల్ఎండీ ఆగస్టు చివరి వారంలో పూర్తిస్థాయిలో నిండింది. వరద పోటెత్తడంతో ఎత్తిపోసిన నీరు ఖరీదైనది కావడంతో వృధా చేయకుండా కాకతీయ కాలువకు వదిలారు.24 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల ఎల్ఎండీలో ఆగస్టు చివరి వారం వరకు సగం కూడా నిండ లేదు. పది టీఎంసీలకు పైగా ఎత్తిపోసిన నీటిని మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీ వదలడంతో జలకళ సంతరించుకుంది. అల్పపీడన ప్రభావాలతో కురిసిన వర్షాలతో ఎగువ మానేర్, మిడ్ మానేర్, లోయర్ మానేర్ డ్యామ్ లు పూర్తి స్థాయిలో నిండాయి. ఎత్తిపోసిన నీళ్లు ఖరీదైనవి కావడంతో వృధా చేయకుండా అధికారులు ఆచీతూచి వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ లో తొలిసారి రెండు గేట్లు ఎత్తి ఐదు వేల క్యూసెక్కుల నీటిని దిగువ మానేర్ వాగులోకి విడుదల చేసి గంటన్నరలోపే గేట్లు మూసేశారు.రెండోసారి సెప్టెంబర్ 29న రెండు గేట్లు ఎత్తి 5202 క్యూసెక్కుల నీటిని దిగువ మానేర్ లోకి విడుదల చేశారు. కాకతీయ కెనాల్ ద్వారా 3500 క్యూసెక్కులు వదిలారు. 12 గంటల పాటు గేట్లెత్తి నీటి వదిలిన అధికారులు ఆ తర్వాత గేట్లు మూసేశారు. ప్రస్తుతం మిడ్ మానేరు నుంచి సుమారు 12 వేల క్యూసెక్కుల నీరు వచ్చి ఎల్ఎండీకి చేరుతుండడంతో ఎల్ఎండీ పూర్తిస్థాయిలో నిండింది. ప్రస్తుతం రెండు గేట్లు ఎత్తి 5000 క్యూసెక్కుల మానేరు వాగులోకి వదిలారు. మరో 5 వేల క్యూసెక్కుల నీటిని కాకతీయ కాలువకు విడుదల చేస్తున్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోసిన ఖరీదైన వాటర్ వృధాగా వదులుతున్నారనే ఆందోళన వ్యక్తం అవుతుంది. ఎత్తిపోసిన నీటిని వృధా చేయకుండా స్టోరేజ్ చేయాల్సింది పోయి మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి తరలించిన నీటిని ఎల్ఎండీ నుంచి వృధాగా మానేరు వాగులోకి వదలడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా అధికారులు నీటిని వృధా చేయకుండా మిడ్ మానేరు నుంచి ఎల్ఎండీకి నీటి విడుదలను ఆపి, ఎల్ఎండీ వాటర్ వృధా చేయకుండా కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# హైడ్రా.. యాప్ రెడీ...

**బ్యూరో రిపోర్ట్ పెన్‌పవర్ హైదరాబాద్, అక్టోబరు 8:** హెచ్ఎండీఏ పరిధిలోని చెరువుల విస్తీర్ణంపై సర్వే చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మూడు నెలలలోపు హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, జలాశయాల ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల వివరాలు సేకరించి వెబ్ సైట్ లో వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం సాయంత్రం తెలిపారు. చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా హైడ్రా చర్యలు తీసుకుంటుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. హైడ్రా త్వరలో ప్రత్యేక యాప్ తీసుకొస్తుందని, అందులో నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. హైదరాబాద్, జీహెచ్ఎంసీ పరిధిలోని చెరువల ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లు గుర్తించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, స్టేట్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ అధికారులతో ఐపీఎస్ రంగనాథ్ సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించారు. ఇకనుంచి జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో చెరువులు, ప్రభుత్వ భూములు



ఆక్రమణలకు గురికాకుండా ఉండేందుకు హైడ్రా యాప్ తెస్తామన్నారు. బాధితులు, ప్రజలు ఆఫీసులకు రాకుండా.. హైడ్రా యాప్ ద్వారా ఫిర్యాదులు చేసే

అవకాశం ఉంటుందని చెప్పారు. ఆక్రమణలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేలా ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది.ప్రభుత్వ భూములుగానీ, చెరువులు, కుంటల స్థలాలు ఆక్రమణకు గురైతే క్షణాల్లో తెలిసేందుకు యాప్ వ్యవస్థను తెస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉన్నట్లుగా నగరంలోని చెరువులకు పూర్వవైభవం తేవడానికి కృషి చేస్తామన్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతతో పాటు అనంతరం వ్యర్థాల తొలగింపు సైతం ఉంటుందన్నారు. మొదటగా ఎర్రకుంట, కూకట్ పల్లి నల్లచెరువలో వ్యర్థాల తొలగింపు చేపట్టాలని నిర్ణయించినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పించేందుకు జీహెచ్ఎంసీ చట్టాలలో మార్పులకు ఇటీవల రాష్ట్ర మండలి ఆమోదం తెలిపింది. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ఆ ఫైలుపై గవర్నర్ సైతం సంతకం చేశారు.

# రేవంత్ రెడ్డిపై మంద కృష్ణ మాదిగ విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ విమర్శలు గుప్పించారు. మాలలకు అనుకూలంగా ఉంటూ... మాదిగలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ తీరును నిరసిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాల నుంచి కలెక్టర్ కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నాలు చేయాలని చెప్పారు. కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని సూచించారు.

మాదిగలకు రేవంత్ ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందని... నమ్మించి నట్టేట ముంచిందని మంద కృష్ణ విమర్శించారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్టు నటిస్తూ... మాలల కొమ్ము కాస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ పీసీసీ చీఫ్ గా ఉన్నప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చి, మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చారని అన్నారు. రేవంత్ వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గాయని చెప్పారు.

# ఈడీ ముందు హజరయిన అజారుద్దీన్

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అజారుద్దీన్ మంగళవారం ఈడీ ముందు హజరయ్యారు. గతంలో ఉప్పల్ పిఎస్ లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈసీఐఆర్ నమోదు చేసిన చేసిన విషయం తెలిసిందే. 2020 - 2023 మధ్యలో హెచ్సీఏ లో జరిగిన అక్రమాలపై ఉప్పల్ పోలీస్ స్టేషన్లో పలు ఫిర్యాదులు అందాయి. 3.8 కోట్ల రూపాయల అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. క్రికెట్ బాల్స్ కొనుగోలు, జిమ్ ఎక్విప్మెంట్, ఫైర్ ఎక్విప్మెంట్, బకెట్ చైర్స్ కొనుగోలు లో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. ఇదే వ్యవహారంలో అజారుద్దీన్ ముందస్తు బెయిల్ పొందాడు. ఈటీ 0తాజాగా అజారుద్దీన్ కు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అయన మంగళవారం విచారణ కు హాజరు అయ్యారు. తనపై కావాలనే తప్పుడు అభియోగాలు మోపారు ఇవన్నీ ఫాల్స్ కేసులు అని ఆజార్ అన్నారు.

# బతుకమ్మ కోలాటాలు, దాండియా పోలీసులు అడ్డుకుంటే చూస్తూ ఊరుకోము

**హైదరాబాద్ పెన్ పవర్:**బతుకమ్మ పండుగలకు పర్మిషన్లు తీసుకోవాలని ప్రభుత్వం ఆంక్షలు విధిస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ప్రత్యేక పండుగ. మైకులు పెట్టొద్దు, సౌండు బాక్స్ లు పెట్టకుండా బతుకమ్మ ఆడుకోవాలి అని కొత్త సాంప్రదాయం పెట్టింది ప్రభుత్వమని అయన మండిపడ్డారు. గత పది సంవత్సరాలలో కేసీఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ పండగ ఘనంగా నిర్వహించేవారు . కేసీఆర్ ప్రభుత్వంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలను అందజేసేవారు. రేవంత్ ప్రభుత్వం ఆడపడుచులకు బతుకమ్మ చీరెలు ఇవ్వకుండా మానేశారు. ఆడపడుచులు బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ సంబరాలు చేసేవారు. బతుకమ్మ పాటలలో, కోలాటాలలో మైకులు ,సౌండ్ పెట్టొదంటూ ప్రభుత్వం హెచ్చరిస్తున్నారు. బతుకమ్మ పండుగ వేడుకల్లో ప్రభుత్వం రాజకీయాలు చేయొద్దు. ఆడపడుచులు బతుకమ్మలో కోలాటాలు, పాటలు ఆడుతుంటే పోలీసులు ఇబ్బందులు పెట్టొద్దని అన్నారు

# ఇంటింటికి వెళ్ళి బీజేపీ సభ్యత్వాలను నమోదు

**పాల్గోన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి**

**హైదరాబాద్ పెన్ పవర్:**అనపర్తి గ్రామంలో మసీద్ సెంటర్, పాత పేటలలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ శివరామకృష్ణనీరాజు పాల్గోన్నారు. ఇంటిఇంటికి వెళ్ళి ఫోన్ ద్వారా 8800002024 కి మిస్డ్ కాల్ యిప్పించి బీజేపీ పార్టీ సభ్యత్వాలను నమోదు చేయించి ఆన్లైన్ ద్వారా బీజేపీ సభ్యత్వాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం బీజేపీ నాయకులు,,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# జనసేన చేతికి పిఠాపురం కో ఆపరేటివ్ సొసైటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**పిఠాపురం అర్బన్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గ కమిటీని జనసేనపార్టీ కైవసం చేసుకుంది. పాలకవర్గం ఎన్నికల్లో అయిదువార్డులకు గానూ జనసేన 3,టీడీపీ 1,గెలుపొంద గా ఇండిపెండెంట్ ఒకరు గెలు పొం దారు.

సొసైటీలో పాలక వర్గ నూతన కమిటీ డైరెక్టర్ల ప్రమా ణస్వీకారం ఘనంగా జరిగింది. అనంతరం ఛైర్మన్,వైస్ ఛైర్మన్ పదవులకు జరిగిన ఎన్నికల్లో ఛైర్ పర్సన్గా జనసేనపార్టీకి చెందిన చెల్లుబోయిన ప్రమీలానాగేశ్వ రావు,ఆ పార్టీకే చెందిన టైల్స్ బాబీ అనే మేళం రామకృష్ణ వైస్ ఛైర్మన్గా నూ ఎన్నికయినట్లు ఎన్నికల అధి కారిగా వ్యవహరించిన దుర్గాప్రసాద్ ప్రకటించారు.ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ చెల్లుబోయిన ప్రమీలానాగే శ్వరావును,వైస్ ఛైర్మన్ టైల్స్ బాబీని,ఇతర డైరెక్టర్లు అరిగెల ప్రసాదరావు,అద్దంకి వేంకటరమ ణను జనసేనపార్టీ పిఠాపురం ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ అభినం దించారు.అనంతరం ఎన్నికల అధికారి దుర్గాప్రసాద్,మర్రెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లా డారు.కాగా.,105 సంవత్సరాల పిఠాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చరిత్రలో తొలిసారిగా ఒక మహిళ ఛైర్ పర్సన్ కావడం విశేషం.జనసేన నాయకులు సూరవరపు సురేశ్,పిల్లా శివ శంకర్,మార్నీడి రంగబాబు, చెల్లుబోయిన సతీశ్,జ్యోతుల సతీశ్,ఓదూరి నాగేశ్వరరావు, ఓదూరి కిశోర్,ఊటా నానిబా బు,ఓగేటి మురళీ,దేవరపల్లి రామారావు తదితరులు గెలు పొందిన వారిని అభినందించారు..

# ఏఐఎఫ్ బీ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా సన్నీ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా పెద్దపల్లి జిల్లాకు చెందిన బొంకూరి సురేందర్ సన్నీని నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి మంగళవారం తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా, రానున్న రోజుల్లో ఉమ్మడి జిల్లాల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా పని చేయాలని సన్నీకి సూచించారు. తన నియామకానికి సహకరించిన సురేందర్ రెడ్డికి సన్నీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల్లో ఏఐ ఎఫ్ బీ పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా పని చేస్తానని సన్నీ తెలిపారు.

## కొత్తగా రైళ్ళను ప్రారంభించండి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.

**హైదరాబాద్ పెన్ పవర్:**కాజీపేట నాగపూర్ దారిలో నూతన రైళ్ళను ప్రారంభించాలని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లో సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ నాగ్య ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అలాగే ప్రముఖ రైళ్లను పెద్దపల్లి ఓదెల రామగుండం మంచిర్యాల బెల్లంపల్లి రేచిన్ రైల్వే స్టేషన్లలో సూపర్ఫాస్ట్ రైళ్లను ఆపాలని కోరారు. దీనికిగాను ఆయన సానుకూలంగా స్పందించారు

# పెద్దపల్లి పట్టణాన్ని సుందరికరించడమే లక్ష్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్థాననీ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధి రంగంపల్లి ప్రాంతంలోని 11వ వార్డులో టీ.ఎఫ్.ఐ.డి.సి ప్యాకేజీ -6 ద్వారా ?91.50 లక్షల నిధులతో 8వ వార్డులో శివపురి కాలని రోడ్డు వద్ద ?29 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాన్ని సుందరికరించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అనేక పథకాలను అమలు చేసి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రప్రసాద్ ను పరామర్శించిన తలసాని



**హైదరాబాద్** సీనియర్ సినీ నటులు రాజేంద్రప్రసాద్ ను మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల రాజేంద్రప్రసాద్ కూతురు గాయత్రి మరణించారు. కూకట్ పల్లి లోని ఇందూ విల్లాస్ లోని వారి నివాసానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెళ్లారు. గాయత్రి చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన అనంతరం రాజేంద్రప్రసాద్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు

# ఎవరి దారి వారిదే.. సభ్యత్వాల లక్ష్యానికి దూరంగా బీజేపీ





**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రంలో హ్యాట్రిక్ విజయం సాధించిన బీజేపీ.. మరోసారి సౌత్ రాష్ట్రాలపై దృష్టి సారించింది. అందులో భాగంగా తెలంగాణను టార్గెట్ చేసింది. ఇందుకోసం ఇక్కడ వీలైనన్ని ఎక్కువ సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయించాలని అధిష్టానం ఆదేశించింది. సభ్యత్వాల నమోదు కార్యక్రమం ప్రారంభమై వారాలు గడుస్తున్నా ప్రజల నుంచి పెద్దగా రెస్పాన్స్ రావడం లేదు. అయితే.. ఇందుకు పలు కారణాలు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. బీజేపీలో ఇప్పుడు ముగ్గురు ప్రధాన నాయకులు ఉన్నారు. అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఓ ఎంపీ ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఈటల రాజేందర్.. పార్టీకి ఇప్పుడు ముఖ్యులుగా ఉన్నారు. అయితే.. పార్టీలో ఈ ముగ్గురికి ఒకరంటే ఒకరు పడడం లేదనే ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. ముగ్గురు మూడు దారుల్లో వెళ్తున్నారన్న టాక్ ఉంది. మొన్నటి అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లోనూ అదే వైఖరి అవలంబించారన్న అపవాదు ఉంది. ఈ విషయం అధిష్టానం వరకు కూడా వెళ్లింది. చాలా సందర్భాల్లోనూ వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. పార్టీ పెద్దలు క్లాస్ కూడా పీకారు. అంతా కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారు. %ూశ్రీంశీ =ఝు%  - ఎంతటి యుద్ధం అయినా.. ముగింపు మన మోదీ చేతిలోనే.. కానీ.. వారిలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదని ప్రచారం. అయితే.. బీజేపీకి గతంలో కంటే ఇప్పుడు బలం పెరిగింది. ఎన్నడూలేని విధంగా 8 మంది ఎంపీలను ఆ పార్టీ గెలిపించుకుంది. అటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ 8 మంది ఎమ్మెల్యేలను గెలిపించారు ప్రజలు. దాంతో పార్టీ పుంజుకునే పరిస్థితులు ఉండడంతో అధిష్టానం కూడా తెలంగాణ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి సారించింది. అయితే.. సభ్యత్వాల నమోదును టార్గెట్ పెట్టినప్పటికీ ఆ స్థాయిలో కావడం లేదని అధిష్టానం ఆగ్రహంతో ఉంది. దాంతో రాష్ట్ర నాయకత్వంపై గుర్రుగా ఉన్నట్లు తెలిసింది. %ూశ్రీంశీ =ఝు% - కోలుకున్న కమలం... జమిలికి సిద్ధమయ్యే ఫలితం!! అందులోభాగంగా ఇటీవల పార్టీ చీఫ్ జేపీ నడ్డా కూడా రాష్ట్రానికి వచ్చారు. ముఖ్యనేతలతో భేటీ అయ్యారు. సభ్యత్వ నమోదును పట్టించుకోకపోవడంపై క్లాస్ ఇచ్చారు. అయితే.. పార్టీ చీఫ్ జమ్ము ఎన్నికల్లో బిజీగా ఉండడం.. మిగిలిన నేతల్లో సఖ్యత లేకపోవడం వల్లే ఇలా జరుగుతున్నట్లు అధిష్టానం దృష్టికి పలువురు తీసుకెళ్లారు. ముఖ్యనేతలకు ఒకరంటే ఒకరు పడకనే నిత్యం ఢిల్లీ బాట పడుతున్నారని టాక్. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ టైమ్ పాస్ చేస్తున్నారని అధిష్టానం కూడా ఫైర్ అయినట్లుగా తెలుస్తోంది. ఢిల్లీ పర్యటనలు మాని రాష్ట్రంలో సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఇటీవలే స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి జమ్ము నుంచి రాష్ట్రానికి చేరుకున్నారు. ఇక బండి సంజయ్ అమ్మవారి మాల ధరించి అమ్మవారి సేవలో కరీంనగర్‌లోనే ఉండిపోయారు. ఇక మరోనేత ఈటల రాజేందర్ నిత్యం సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారనే కానీ సభ్యత్వ నమోదుపై పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. దాంతో బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాలు అంత ఈజీ అయ్యే పరిస్థితులు లేవని పార్టీలో చర్చ నడుస్తోంది.

# కోలుకున్న కమలం... జమిలికి సిద్ధమయ్యే ఫలితం!!




**హైదరాబాద్ పెన్ పవర్:**మోడీ మూడోసారి ప్రధాని అయిన తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి గుడ్ న్యూస్ చెప్పే ఫలితాలే వచ్చాయని భావించాలి. ఇందులో భాగంగా అటు హర్యానాలో హ్యాట్రిక్ విజయం దక్కగా.. జమ్మూకశ్మీర్ లోనూ గతం కంటే మెరుగైన ఫలితాలే దక్కాయి. ఈ సమయంలో జమిలీ ఎన్నికల అంశం తెరపైకి బలంగా చర్చకు వస్తోంది. అవును... ఈ ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో, చెప్పుకున్న స్థాయిలో బీజేపీ రాణించలేదు! నితీష్ కుమార్, చంద్రబాబుల మద్దతులో కేంద్రంలో మోడీ 3.0 సర్కార్ నడుస్తుంది. అయితే తాజా హరియాణా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా బీజేపీకి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయనే చెప్పాలి. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ పాలన ఉండటంతో.. తాజాగా హరియాణాను కోల్పోతే ఆ ప్రభావం కచితంగా మిగిలిన వాటిపైనా పడే అవకాశం ఉందనే విశ్లేషణలు తెరపైకి వచ్చాయి. అయితే.. తాజాగా దక్కిన హరియాణా విజయంతో బీజేపీ బలం మరింత పెరిగింది.. ఈ తాజా విజయంతో బీజేపీ ఖాతాలో 13వ రాష్ట్రం వచ్చి చేరింది! మరోవైపు విజయం దక్కకపోయినా జమ్మూకశ్మీర్ లోనూ బీజేపీ బలమైన శక్తిగానే ఆవిర్భవించింది. గతంలో 25 సీట్లకే పరిమితమైన ఈ పార్టీ ఈసారి 29 స్థానాలను తన ఖాతాలో వేసుకోగలిగింది. ఈ సమయంలో... జమిలీ ఎన్నికలకు వెళ్లేందుకు ఈ తాజా ఫలితాలు, నెంబర్లు భారతీయ జనతాపార్టీకి ఊతమివ్వనున్నాయనే చర్చ మొదలైంది. %ూశ్రీంశీ =ఝు% - ఎంతటి యుద్ధం అయినా.. ముగింపు మన మోదీ చేతిలోనే.. వాస్తవానికి జమిలీ ఎన్నికల విషయంలో బీజేపీ ఉత్సాహం ప్రదర్శిస్తుందనే కామెంట్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రాం నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని నియమించడం.. ఆ కమిటీ జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఇటీవల తమ నివేదికను రాష్ట్రపతికి అందజేయడం కూడా జరిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం హర్యానాలో హ్యాట్రిక్ విజయం.. మోడీ 3.0 ఏర్పడిన తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం.. జమ్మూకశ్మీర్ లోనూ ఉన్నంతలో మంచి ఫలితాలు సాధించడంతో వీలైనంత త్వరలో జమిలీ ఎన్నికల కార్యచరణ దిశగా బీజేపీ అడుగులు వేసినా ఆశ్చర్యం లేదని అంటున్నారు రాజకీయ పరిశీలకులు. %ూశ్రీంశీ =ఝు% - ఎవరి దారి వారిదే.. సభ్యత్వాల లక్ష్యానికి దూరంగా బీజేపీ పైగా ప్రస్తుతానికి జేడీయు నితీష్ కుమార్, టీడీపీ చంద్రబాబుల సహకారంతో అధికారంలో కొనసాగుతున్న బీజేపీ.. గడిగడిగండం నూరేళ్ల ఆయుష్షు అనే పరిస్థితిలో ఉందనే విశ్లేషణలు తెరపైకి వస్తున్న వేళ.. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థాయికి చేరుకోవాలని బీజేపీ బలంగా భావిస్తుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో జమిలీ ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనకు హరియాణా ఎన్నికల ఫలితం, జమ్మూకశ్మీర్ లో పెరిగిన సీట్లు బలం కలిగించే అవకాశాలున్నాయని అంటున్నారు పరిశీలకులు. ఈ నేపథ్యంలో... బీజేపీ అధిష్టాణం ఎలాంటి ఆలోచనలు చేస్తోందనేది ఆసక్తిగా మారింది.